క్లుప్తంగా

క్రీడా మైదానం ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దాసురాజు

సంతబొమ్మాళి: చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని యువజన సంఘం నాయకుడు సూరాడ దాసురాజు అన్నారు. మరువాడ పంచాయతీ చిన్న మరువాడ సాగరతీరంలో క్రీడా మైదానం నిర్మాణానికి సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా ఉపకరణాల వితరణ



గ్రీన్‌బోర్డు అందజేస్తున్న కొత్తకోట నాగరాజు

కంచిలి: పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డు, రెండు సీలింగ్ ఫ్యాన్లను రేషన్ డీలర్ కొత్తకోట నాగరాజు గురువారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత పైల మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ వంకల ఉమాపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



సరుకులు అందిస్తున్న రాజేష్

కవిటి: మండలంలోని నెలవంకలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మూగజీవాలను కోల్పోయిన ఘటనలో నష్టాన్ని ఎదుర్కొన్న డి.శ్యామల కుటుంబానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్ ఆపన్నహస్తం అందించారు. గురువారం బాధిత కుటుంబానికి రెండునెలలకు సరిపడా రేషన్ సరుకులు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం



భవనం ప్రారంభోత్సవంలో రామకృష్ణ

కాశీబుగ్గ: పలాస మండలం టెక్కలిపట్నం పంచాయతీ శివారులో జడ్యాడ వద్ద ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని టెక్కలిపట్నం గ్రామానికి చెందిన కైలాసవాస చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాలవలస రామకృష్ణ నిర్మించారు. గురువారం ఈ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్యాడ, టెక్కలిపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ భూముల కౌలుకు వేలం

టెక్కలి: టెక్కలిలోని గోపాల జగన్నాథస్వామి ఆలయానికి చెందిన భూములు కౌలుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవస్థానం అధికారులు జి.ప్రసాద్‌బాబు, టి.పి.మనస్వి, వి.రాధాకృష్ణ తెలిపారు. సుమారు 15.32 సెంట్లకు సంబంధించి సంవత్సరానికి రూ.2,44,300 చెల్లించేందుకు బహిరంగ వేలంలో రైతులు కౌలు హక్కును దక్కించుకున్నట్లు వెల్లడించారు. గతం కంటే రూ.40 వేలు అదనంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

బాలికావిద్యను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రతిఒక్కరూ బాలికా విద్యను ప్రోత్సహించినప్పుడే సమాజంలో మానవతా విలువలు పెరుగుతాయని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. గురువారం బెల్లుపడ కేజీబీవీ ఆవరణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సంకల్ప 100 రోజుల కార్యక్రమాన్ని సీడీపీఓ నాగరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికలు, మహిళల చట్టాలు, బేటీ బచావో- బేటీ పడావో, గుడ్‌టచ్-బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ప్రిన్సిపల్ శిరీష, వార్డు కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, గ్రామపెద్దలు కొండా శంకర్, ఏ.జీవులు, జాని, భాస్కర్, ఎస్.కోటేశ్వరరావు, ఎస్.సరస్వతి, సత్యవతి, వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



కవిటి: ఇద్దివానిపాలెం ఉన్నత పాఠశాలలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం మురళీప్రకాష్



వజ్రపుకొత్తూరు: సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసిన తహసీల్దార్ సురేష్, అధికారులు



సంతబొమ్మాళి: అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో ఉమాసుందరి



కంచిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ జగదీష్

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం



ఇచ్ఛాపురం రూరల్: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అల్లూరికి నివాళులు అర్పిస్తున్న మహిళా సంఘ ప్రతినిధులు

బ్రిటీషర్ల దాస్య శృంఖలాల నుంచి దేశానికి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు గుండె ధైర్యంతో పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. గురువారం అల్లూరి జయంతి సందర్భంగా టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సీతారామరాజు చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పోరాటాలను కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్



సోంపేట: జింకిభద్రలో అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు



కంచిలి: బూరగాంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సెక్రటరీ మహమ్మద్ సల్మాన్, నేతలు



ఇచ్ఛాపురం: మున్సిపల్ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ ఎన్.రమేష్



కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో అల్లూరి వేషధారణలో విద్యార్థి



ఇచ్ఛాపురం: అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పతంజలి యోగాసమితి ప్రతినిధులు



కాశీబుగ్గ: దానగోర గిరిజన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అల్లూరి జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేటలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తిప్పన దుర్యోధనరెడ్డి



కవిటి: కవిటి మండల పరిషత్‌లో అల్లూరికి నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి



ఇచ్ఛాపురం రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు



కంచిలి: అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహశీల్దార్ ఎం.వి.కె.ఎస్. రవి

కౌలు గుర్తింపు కార్డులతో ప్రయోజనాలు



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న అధికారులు, నాయకులు



నందిగాం: బెజ్జిపల్లిలో కౌలు రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ

నందిగాం: కౌలు రైతు గుర్తింపు కార్డులతో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని నందిగాం మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ అన్నారు. గురువారం బెజ్జిపల్లి, పెద్దతామరాపల్లి రైతు సేవా కేంద్రాల్లో కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సేవలు, రుణాలు పొందాలంటే కచ్చితంగా గుర్తింపుకార్డులు కలిగి ఉండాలన్నారు. వివరాలకు వీఏఏలకు సంప్రదించాలని సూచించారు.

సోంపేట: సాగుదారు హక్కు పత్రాలపై కౌలు రైతులు అవగాహన కలిగి ఉండాలని సోంపేట మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. మాకన్నపురం, సుంకిడి, ఎంజీపురం గ్రామ పంచాయతీల్లో రైతులకు సాగుదారు హక్కుపత్రాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు యోగేశ్వరరావు, ఈశ్వరరావు, జీవన్, వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, భార్గవి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: కౌలు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని ఇచ్ఛాపురం మండల వ్యవసాయాధికారి టి.భార్గవి అన్నారు. తేలుకుంచి, బిర్లంగి గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రెవిన్యూశాఖాధికారులు సంయుక్తంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన కౌలు రైతులకు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మేరుగు సీత, మేరుగు సూర్యనారాయణ, కృష్ణారెడ్డి, దక్కత శ్రీరాములు, వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.



సోంపేట: రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి నర్సింహమూర్తి

సేవలే గుర్తింపునిస్తాయి

వజ్రపుకొత్తూరు: ఏ ఉద్యోగికైనా విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని పాతటెక్కలి సర్పంచ్ తుంగాన సుశీల అన్నారు. వజ్రపుకొత్తూరు సచివాలయంలో పంచాయతీ వీఆర్‌ఓగా సుదీర్ఘ కాలంపాటు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత వీఆర్‌ఓ గాలి రవిని సచివాలయ సిబ్బందితో కలిసి గురువారం సన్మానించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



రవిని సన్మానిస్తున్న సర్పంచ్, సచివాలయ సిబ్బంది

దాతల ఔదార్యం



విద్యార్థికి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

సోంపేట: సోంపేట పట్టణానికి చెందిన పిట్ట ఢిల్లేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుమారుడు పిట్ట ధీరజ్ ఏడో తరగతి చదువుతున్నాడు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ రోటరీ రీజనల్ పబ్లిక్ మేనేజర్ దుద్ది శ్రీనివాసరావు విద్యార్థిని చదివించేందుకు దత్తత తీసుకున్నారు. పాఠ్య పుస్తకాలు, విద్యాసామగ్రితో పాటు రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. అదే విధంగా, పలాసపురం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు బెండాళం జయమ్మకు గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ అప్పలస్వామి సహకారంతో కృత్రిమ కాలును దుద్ది శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కె.రవికుమార్, శ్యాం, వజ్జ మృత్యుంజయం పాల్గొన్నారు.



బెండాళం జయమ్మకు కృత్రిమ కాలు అందజేస్తున్న దుద్ది శ్రీనివాసరావు

ఆదర్శ ఉద్యమ ఉపాధ్యాయ నేత ఓంకార్



ఓంకార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పలాస: ఉద్దానం ప్రాంతానికి త్యాగం చేసే గొప్ప గుణం ఉంది, నాటి వెంపటాపు సత్యం, పైలా వాసుదేవరావు తదితరుల నుంచి నేటి వరకు ఉపాధ్యాయ రంగంలో ఎంతోమంది ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం పోరాడారని, ఆ కోవకు చెందిన వారే బత్తిన ఓంకార్ మాస్టారు అని పలువురు వక్తలు కొనియాడారు. పలాస మండలం నీలావతి గ్రామంలోని యు.వి.వి గ్రంథాలయం ఆవరణలో గురువారం బి.ఓంకార్ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో యు.వి.వి.అధ్యక్షుడు బొమ్మాళి శివ, గౌరవాధ్యక్షుడు కుత్తుం ప్రకాశరావు, జి.లోకేశ్వరరావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, వైద్యులు తెప్పల ఆనంద్, లక్ష్మీ ప్రసన్న, ఎ.పి.జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, మాజీ ఎంపీటీసీ పోతనపల్లి గీతమ్మ, తాండ్ర ప్రకాశ్, పోతనపల్లి కుసుమ, కవులు నిశితాసి, కుత్తుం వినోద్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర కార్యదర్శి మద్దిల వినోద్, ఇసాకోటి జోగారావు, కుత్తుం సుధాకర్, దుమ్ము శంకర్, శిశిధర వర్మ, డాక్టర్ కుమార్ నాయక్, బోనెల గోపాల్, రాపాక ధనరాజు, తెప్పల వాసు, కంచరాన రమేష్, మద్దిల రామారావు, తామాడ మదన్, కోరాడ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

సంతబొమ్మాళి: మరువాడ పంచాయతీలో గురువారం 350 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి మాట్లాడుతూ పశువులకు గొంతు, జబ్బువాపు వ్యాధుల నుంచి టీకాలు రక్షణ కలిగిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ వెంకటరావు, మాజీ సర్పంచ్ కర్రి రామిరెడ్డి, సూరాడ దాసురాజు, ఉపసర్పంచ్ సీతయ్య పాల్గొన్నారు.

'మున్సిపల్ చైర్మన్‌పై దాడి ఒట్టి పుకారే'

కాశీబుగ్గ: మున్సిపల్ చైర్మన్‌పై దాడి జరిగిందంటూ వస్తున్న కథనాలను టీడీపీ పట్టణ కార్యదర్శి సప్ప నవీన్‌కుమార్ ఖండించారు. పురుషోత్తపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24వ వార్డులో 155 పింఛన్లు ఉండగా 16 మందికి మాత్రమే పింఛన్లు ఇవ్వలేకపోయారని, ఇంతలో సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు వివరించారు. మరో రోజు గడువు ఉన్నా తన ఇంటి వద్దకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చేరుకుని తనను, సచివాలయ సిబ్బందిని దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారని ఆరోపించారు. దీంతో స్థానికులు ఆగ్రహావేశాలతో రావడాన్ని గమనించిన తాను వారి దాడి నుంచి చైర్మన్ బల్ల గిరిబాబును, అతని సోదరుడు ఆనంద్‌ను రక్షించేందుకు తాపత్రయపడ్డానే తప్ప ఆయనపై దాడి చేసిన సందర్భం లేదన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బంద్‌లో పాల్గొంటున్న విద్యార్థి సంఘ నాయకులు

కాశీబుగ్గ: దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, పలాస హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలతో పాటు పలు ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎస్.దివ్య మాట్లాడుతూ నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గోరు వాసుదేవరావు, గుణశేఖర్, రవికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: విద్యా రంగంలో సమస్యలపై పలు విద్యార్థి సంఘాలు గురువారం నిర్వహించిన బంద్ పాక్షికంగా జరిగింది. పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసివేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలపై దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా..

9న ఉచిత కంటి వైద్య శిబిరం

కాశీబుగ్గ: విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం పది గంటలకు పలాస సత్యసాయి మందిరం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ అవసరం అనుకున్న వారు బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, దుస్తులు, సామగ్రితో హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కంచిలి: మండలంలోని మఠం సరియాపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజినీర్ ఎన్.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కుంబరినాగాం, పోలేరు, డి.జి.పురం, కేసరపడ , ముండ్ల సచివాలయం పరిధిలోని గ్రామాల్లో సరఫరా ఉండదని, వినియోదారులు సహకరించాలని కోరారు.

రాధావల్లభాపురంలో రక్తదాన శిబిరం

టెక్కలి: మండలంలోని రాధావల్లభాపురంలో గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సీపాన సంజయ్ ఆధ్వర్యంలో శిబిరంతో పాటు నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు.

బిషప్‌గా పాస్టర్ కిరణ్‌కుమార్



బిషప్ బిరుదు అందుకుంటున్న పాస్టర్ చింతకాయల కిరణ్‌కుమార్

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 31వ వార్డు ఎర్ర చెరువు వద్ద చర్చిలో స్థానిక పాస్టర్ చింతకాయల కిరణ్‌కుమార్‌కు గురువారం గౌరవ బిషప్ బిరుదుతో సత్కరించారు. జిల్లా క్రైస్తవులు, కాపరులు, పరిచర్యల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిషప్ గంజి ఆర్. ఎజ్రా, జిల్లా అధ్యక్షుడు కె.అబ్రహం, బిషప్ సూరాడ డానియల్, బిషప్ రాజ్‌కుమార్, బిషప్ యేసుపాదం, న్యాయ సలహాదారులు జీఎంఎస్ అనిల్ రాజ్, కేపీడీ ప్రసాద్, పాస్టర్లు పిలక రమణ, రుషి, ప్రేమ్‌కుమార్, మన్నా జోసెఫ్, థామస్ అండ్రేయ, జనార్దన్, మూర్తి, కాలేబ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'చిన్నారులకు మెరుగైన సేవలందించండి'



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌జేడీ చిన్మయిదేవి

టెక్కలి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని ఐసీడీఎస్ ఆర్‌జేడీ జి.చిన్మయిదేవి అన్నారు. ఆమె గురువారం జిల్లాలోని టెక్కలి, కోటబొమ్మాళి, ఎచ్చెర్ల, సారవకోట మండలాల్లో ఐసీడీఎస్ కార్యాలయాలను, పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారం వివరాలకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పరిసరాలు ఆహ్లాదంగా ఉండాలని సూచించారు. ఆర్‌జేడీ పరిధిలో గల 712 నూతన భవనాలకు ప్రతిపాదన సిద్ధం చేశామన్నారు. ఆమెతో పాటుగా ఐసీడీఎస్ పీడీ పి.శోభారాణి, సూపర్‌వైజర్లు జలజాక్షి, లక్ష్మి, సంధ్యరాణి తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

కాశీబుగ్గ : వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవంటూ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని గాయత్రినగర్ సచివాలయం వద్ద గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ, ఏఎన్‌ఎం కద్దాల ఇందిరమ్మ, సచివాలయ మహిళా పోలీసు జి.రోజా, వీఆర్‌ఓ స్రవంతి, ఆశా కార్యకర్త లావణ్య, మున్సిపల్ సిబ్బంది ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు ఆచరణీయం

ఇచ్ఛాపురం రూరల్: స్వామీ వివేకానందుడి బోధనలు ఆచరణీయమైనవని ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం బి.సూర్యనారాయణ అన్నారు. వివేకానందుని వర్ధంతి సందర్భంగా ఇన్నేశుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు బి.శంకరం, ఎం.తారకేశ్వరరావు, పి.దాశరథి, విద్యార్థులు పాల్గొన్నారు.